-∅ (శూన్యం) (తద్ధర్మార్థకం) ముందు:

చూచు- ఁ=చూచుఁ (3:5223)

-దు (తద్ధర్మార్థక/భవిష్యత్కాలికం) ముందు:

తద్ధర్మార్థక/భవిష్యత్కాలిక ప్రత్యయమైన 'దు' పరమైనపుడు ధాత్వంత 'చు' లోపిస్తుంది. ప్రత్యయగత దకారం తకారంగా మారుతుంది. (చూ. 4.2.2.4)

చూచు-దు-రు=చూచు-తు-రు=చూతురు (4:511)

సంయుక్త ధాతువులలో సహాయక క్రియగా వచ్చే '-చూచు' కూడా ఇదే విధంగా ప్రవర్తించడం కనిపిస్తోంది.

తలఁపచూడను (4:2319)

### 4.2.4.5.5 చొచ్చు

సపదాంశాలు: (i) చొర్-/చొఱ్-
(ii) చొచ్చ్-
(iii) చొచ్చు-

(i) చొర్-/చొఱ్- :

చొచ్చు-అఁ=చొర్*-అఁ=చొరఁ (6:5513) (*చూ. 4.2.2.1)

(ii) చొచ్చ్- :

-ఇ (క్త్వార్థకం) ముందు:

చొచ్చు-ఇ=చొచ్చి (6:795)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

చొచ్చు-ఇన=చొచ్చ్*-ఇనఁ=చొచ్చినఁ (6:9030) (*చూ. 4.2.2.1)

-ఇనఁ (చేదర్థకం) ముందు:

చొచ్చు-ఇనఁ=చొచ్చ్*-ఇనఁ=చొచ్చినఁ (6:9030) (*చూ. 4.2.2.1)

-ట (భావార్థకం) ముందు:

చొచ్చు-ట=చొచ్చ్*-ట=చొచ్చుట (1:4082) (*చూ. 4.2.2.1)

(iii) చొచ్చు- :

మొదటి తరగతి ప్రత్యయాల ముందు:

శ్రీరామాయణం కావ్యంలో 'చొచ్చు'కు ప్రయోగాలు లేవు.

4.2.4.5.6 తెచ్చు

సపదాంశాలు (i) తే-
(ii) తెచ్చ్-
(iii) తెచ్చు-

ఉదా.

(i) తే- :

మూడవ తరగతిలోని అకారాద్య ప్రత్యయాల ముందు.

ఉదా.

-అక (వ్యతిరేక క్త్వార్థకం) ముందు:

తెచ్చు-అక=తే-*అకఁ=తేకఁ (2:7436)

* హ్రస్వాచ్చుగానీ, దీర్ఘాచ్చుగానీ ఉన్న ఏకాక్షర ధాతువులకు పరమైన ప్రత్యయాది

అచ్చు లోపిస్తుంది. (చూ.4.2.2.6)

"తే తేరులు తెచ్చునకగు" అనే సూత్రంద్వారా బాలవ్యాకర్త ఇటువంటి రూపాలు సాధించాడు. (చూ. బాలవ్యా. క్రియా.:93)

(ii) తెచ్- :

రెండవ తరగతి ప్రత్యయాలముందు వస్తుంది.

ఉదా.
-ఇ (క్త్వార్థకం) ముందు:

తెచ్చు-ఇ=తెచ్-ఇ=తెచ్చి (2:7558)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

తెచ్చు-ఇన=తెచ్-ఇన=తెచ్చిన (2:7660)

(iii) తెచ్చు- :

మొదటి తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.

ఉదా.
-దు (తద్ధర్మార్థకం/భవిష్యత్కాలికం)ముందు:

తెచ్చు-దు- ఁ-తెచ్చు-తు- ఁ=తెత్-తు- ఁ=తెత్తుఁ (2:8853)

తద్ధర్మార్థక/భవిష్యత్కాలిక ప్రత్యయమైన -దు పరమైనపుడు తెచ్చు ధాతువులోని చ్చు, తకారంగానూ ప్రత్యయగత దకారం తకారంగానూ మారతాయి. (చూ. 4.2.2.4)

## 4.2.4.5.7 పోవు

సపదాంశాలు (i) పొ-
(ii) పో- ~పోవ్-
(iii) పోయ్-
(iv) పోవు-

(i) పొ- :

మూడవ తరగతి ప్రత్యయమైన -ఉ ముందు వస్తుంది.

ఉదా.

పోవు-ఉ-మ్ము=పొ-ఉ-మ్ము=పొమ్ము (2:10666)
పోవు-ఉ- ండు=పొ-ఉ- ండు=పొండు (3:6213)

(ii) పో- :

మూడవ తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.

ఉదా.
-అన్ (అన్నంతం) ముందు:

పోవు-అన్=పోవ్-అన్=పోవన్ (6:194)

-అన్ (వ్యతిరేక క్త్వార్థకం) ముందు:

నుడి-పోవు-అక=నుడి-పో=*అక=నుడిపోక=నుడివోక (6:10481) (*చూ. 4.2.2.6)

(iii) పోయ్-:

రెండవ తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.
ఉదా.
-ఇ (భూతార్థకం) ముందు:

పోవు-ఇ-రి=పోయ్-ఇ-రి=పోయిరి (4:2325)

-ఎ (భూతార్థకం) ముందు:

పోవు-ఎ- c=పోయ్-ఎ- c=పోయెc (6:9518)

-ఇనన్ (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు

పోవు-ఇనc=పోయ్-ఇనc=పోయినc (3:605)

ఈ రూపాన్ని బాలవ్యాకర్త "అగు పోవుల కడ(వాల కిద్వ్యక్రంబులు పరంబగునపుడు యకారంబగు" (బాలవ్యా. క్రియా.:99) అనే సూత్రంద్వారా సాధించాడు.

(iv) పోవు- :

మొదటి తరగతి ప్రత్యయాలముందు వస్తుంది.

ఉదా.
-చున్ (శత్రర్థకం) ముందు:

పోవు-చుc-పోవుచుc (5:4439)

## 4.2.4.5.8 లేచు

సపదాంశాలు: (i) లె-
(ii) లేవ్-
(iii) లేచ్-
(iv) లేచు-

(i) లె- :

మూడవ తరగతిలోని ఉకారాద్య ప్రత్యయం (-ఉ) ముందు వస్తుంది.

ఉదా.

-ఉ (విధ్యర్థకం) ముందు:

లేచు-ఉ-ము్మ=లె-*ఉ-ము్మ=లెమ్ము (3:1620) (*చూ. 4.2.2.6)

(ii) లేవ్- :

మూడవతరగతిలోని అకారాద్య ప్రత్యయాలముందు వస్తుంది.

లేచు-అ- ౘ=లేవ్*-అ- ౘ=లేవ౿ (5:3829)

* అకారాద్య ప్రత్యయం ముందు ధాత్వంత చకారం వకారం అవుతుంది (చూ. 4.2.4.2)

(iii) లేచ్- :

రెండవ తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.

-ఇ (క్త్వార్థకం) ముందు:

లేచు-ఇ=లేచి (6:7522)

(iv) లేచు- :

మొదటి తరగతి ప్రత్యయాలముందు -లేచు ప్రయోగం శ్రీరామాయణంలో లేదు.

## 4.2.4.5.9 వచ్చు

సపదాంశాలు (i) ర-

(ii) రా-

(iii) వచ్చ్-

(iv) వచ్చు-

(i) ర- :

మూడవ తరగతి ప్రత్యయాలలోని ఉకారాద్య ప్రత్యయం (-ఉ) ముందు వస్తుంది.

ఉదా.

వచ్చు-ఉ-మ్ము: ర-*ఉ-మ్ము=రమ్ము (6:10745, 6:11730) (*చూ. 4.2.2.6)

(ii) రా- :

మూడవ తరగతి ప్రత్యయాలలోని అకారాద్య ప్రత్యయాల ముందు వస్తుంది.
ఉదా.

-అన్ (అన్నంతం) ముందు:

వచ్చు-అఁ=రా-*అఁ=రాఁ (6:10979, 6:11383) (*చూ. 4.2.2.6)

-అ (వ్యతిరేకార్థకం) ముందు:

వచ్చు-అ- ఁడు=రా-*అ- ఁడు=రాఁడు (5:4092) (*చూ. 4.2.2.6)

-అక (వ్యతిరేక క్త్వార్థకం) ముందు:

వచ్చు-అక=రా-*అక=రాక (5:4194, 5:4463) (*చూ. 4.2.2.6)

-అని (వ్యతిరేకార్థక విశేషణం) ముందు:

వచ్చు-అని=రా-*అని=రాని (5:4681, 5:4727) (*చూ. 4.2.2.6)

వచ్చు, రమ్ము మొదలైన రూపాలను బాలవ్యాకర్త "అగు వచ్చు చొచ్చు చూచులకు ముత్తు పరంబగునపుడు కారా చొరు చూడులగు" (చూ. బాలవ్యా. క్రియా.:91) అనే సూత్రంలో సాధించాడు.

(iii) వచ్చ్- :

రెండవ తరగతి ప్రత్యయాల ముందు వస్తుంది.

ఉదా.

-ఇ (భూతార్థకం) ముందు:

వచ్చు-ఇ-రి=వచ్చ్-ఇ-రి=వచ్చిరి (1:3779, 6:11891)

-ఎ (భూతార్థకం) ముందు:

వచ్చు-ఎ-ను=వచ్చ్-ఎ-ను=వచ్చెను (2:5747, 3:882)

-ఇతి (భూతార్థకం) ముందు:

వచ్చు-ఇతి=వచ్-ఇతి=వచ్చితి (3:1030, 3:1757)

-ఇ (క్త్వార్థకం) ముందు:

వచ్చు-ఇ=వచ్చ్-ఇ=వచ్చి (3:2335, 3:2404)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

వచ్చు-ఇన-వచ్చ్-ఇన=వచ్చిన (3:2802, 3:2971)

-ఎద (తద్ధర్మార్థకం/భవిష్యత్కాలికం) ముందు:

వచ్చు-ఇనా-రు=వచ్చ్-ఇనా-రు=వచ్చినారు (2:3672, 6:1195)

వచ్చు-ఇనా- ఁడు-వచ్చ్-ఇనా- ఁడు=వచ్చినాఁడు (3:952)

(iv) వచ్చు- :

మొదటి తరగతి ప్రత్యయాలముందు వస్తుంది.

ఉదా.

-చున్(శత్రర్థకం) ముందు:

వచ్చు-చు-ను=వచ్చుచును (1:757, 5:1611,)

-దు (తద్ధర్మార్థకం/భవిష్యత్కాలికం) ముందు:

వచ్చు-దు-రు=వచ్చు-తు-రు=వత్*-తు*-రు=వత్తురు (4:5126, 6:110)

* తద్ధర్మార్థక/భవిష్యత్కాలిక ప్రత్యయమైన -దు పరమైనపుడు వచ్చు ధాతువులోని 'చ్చు' త్ గానూ, ప్రత్యయగత దకారం తకారంగానూ మార్పు చెందుతుంది. (చూ. 4.2.2.4)

## 4.2.4.5.10 వలచు

సపదాంశాలు (i) ఒల్ల- ~వలవ్-
(ii) వలచ్-
(iii) వలచు-

(i) ఒల్ల- ~వలవ్- :

మూడవ తరగతి ప్రత్యాలైన అకారాద్య ప్రత్యయాలైన -అ, -అనిల ముందు వస్తుంది.

ఉదా.

-అ (వ్యతిరేకార్థకం) ముందు:

వలచు-అ- ౘ=ఒల్ల-అ- ౘ=ఒల్లౘ (3:1552, 4:1859)

-అని (వ్యతిరేకార్థక విశేషణ ప్రత్యయం) ముందు:

వలచు-అని=వలవ్-అని=వలవని (5:4067)

(ii) వలచ్- :

రెండవ తరగతి ప్రత్యయాలైన ఇకారాద్య, ఎకారాద్య ప్రత్యయాలముందు వస్తుంది.

ఉదా.

-ఇ (భూతార్థకం) ముందు:

వలచ్-ఇ-=వలచి (2:2501)

-ఎ (భూతార్థకం) ముందు:

వలచ్-ఎ=వలచె (5:1926)

-ఇతి (భూతార్థకం) ముందు:

వలచ్-ఇతి=వలచితి (6:1048)

-ఇన (భూతార్థక ధాతుజ విశేషణం) ముందు:

వలచ్-ఇన=వలచిన (2:2501)

-ఎద (తద్ధర్మార్థకం) ముందు:

వలచ్-ఎద=వలచెద (2:151)

(iii) వలచు- :

తద్ధర్మార్థక ప్రత్యయం ముందు:

వలచ్-దు=వలచ్*-త్-వల-త్-ఉ=వలతు (4:5443) (*చూ. 4.2.2.4)

## 4.2.4.5.11 కల

(1) కేవలం వర్తమాన కాలంలోనే ప్రయుక్తం కావటం (2) కాలబోధక ప్రత్యయం లేకుండానే వర్తమానార్థాన్నివ్వటం ఈ ధాతువుయొక్క ప్రత్యేకత. తక్కిన ధాతువులవలె ఈ ధాతువుకు పురుష బోధక ప్రత్యయాలు చేరతాయి. కృష్ణమూర్తిగారు(1972:210) దీన్ని విశేషాంశాల వర్గంలో చేర్చారు.

ఉదా. కల-ను
కల-ము
కల-వు
కల- ౘు
కల-రు
కల-వు
కల-దు
కల-రు

శ్రీరామాయణంలోని 'కల' ధాతురూపాలు కింద ఉదహరించబడ్డాయి.

ఉదా.

కల-డు=కలడు (1:3519)

కల-దు=కలదు (2:1179)

కల-రు=కలరు (2:1703)

కల-వు=కలవు (2:6935)

లే- :

'కల' ధాతువుకు వ్యతిరేకార్థంలో 'లే-' వస్తుంది.

ఉదా.

కనలేని (2:5346)
ఓర్వలేని (4:3104)

# 4.3 క్రియా రూపాలు

తెలుగులో క్రియా రూపాలను అంతర్నిర్మాణాలు(morphological constructions), బహిర్నిర్మాణాలు (periphrastic constructions)అని రెండు రకాలుగా విభజించవచ్చు.

## 4.3.1 అంతర్నిర్మాణాలు (morphological constructions)

కొన్ని భాషాంగాలు కలసి ఒక రూపంగా ఏర్పడితే దాన్ని 'నిర్మాణ రూపం' అంటాం. నిర్మాణ రూపంలో తప్పనిసరిగా ఉండే ధాతువు లేదా ప్రాతిపదికతో పాటు మరికొన్ని అంగాలుంటాయి. నిర్మాణరూపాలలో ఏ భాషాంగమైనా లోపించినపుడు ఏర్పడే రూపాలు అంత ర్నిర్మాణ రూపాలు. అంతర్నిర్మాణాలు అన్న ఉపవిభాగంలో అంతర్నిర్మాణ రూపాలకు సంబంధించిన చర్చ ఉంటుంది.

అంతర్నిర్మాణ క్రియా రూపాలు సమాపక (finite) అసమాపక (non-finite) భేదాలతో రెండు రకాలు.

### 4.3.1.1 సమాపక క్రియలు (finite verbs)

క్రియా ధాతువుకు కాల-భావ-బోధక ప్రత్యయం(tense-mode suffix), పురుష ప్రత్యయం (personal suffix) చేరి సమాపక క్రియలు ఏర్పడతాయి. వీటికి వాక్యాన్ని సమాపనం చేయగలిగే శక్తి ఉంటుంది.

సమాపక క్రియా రూపం=క్రియాధాతువు+కాలభావబోధక ప్రత్యయం+ పురుష ప్రత్యయం.

#### 4.3.1.1.1 పురుష ప్రత్యయాలు (లింగ-వచన-పురుష ప్రత్యయాలు)

కర్తృనామంయొక్క లింగ, వచన, పురుషలను ఇవి బోధిస్తాయి. బాలవ్యాకర్త మనుష్య పుంబోధకాలను 'మహద్వాచకం' అనీ, తద్భిన్నాన్ని 'అమహద్వాచకం'అనీ పేర్కొన్నాడు("స్త్రీ తిర్యగ్జడ భిన్నంబులును వాని విశేషణంబులును మహత్తులనంబడు" *(తత్సమ.:17)*) బహువచనంలో మనుష్య (స్త్రీ)పుంబోధకాన్ని మహన్మహతీ వాచకం అనీ, మనుష్యేతరాన్ని మహతీత రామహద్వాచకం అనీ వ్యాకర్తలు వివరించారు.

లింగ, వచన పురుష ప్రత్యయాలు ఈ అధ్యయనంలో పురుష ప్రత్యయాలుగా పేర్కోబడ్డాయి.

శ్రీరామాయణంలోని పురుష ప్రత్యయాలు.

| | ఏకవచనం | బహువచనం |
|---|---|---|
| ఉత్తమ పురుష | -ని | -ము/-మి |
| మధ్యమ పురుష | -వు/-వి, -ము/-మ్ము | -రు/-రి, - ఁడు/ ండు |
| ప్రథమపురుష | | |
| మహద్వాచకం | - ఁడు, -ను | -రు/-రి |
| మహతీ వాచకం | -దు/-ది, -ను | -రు/-రి |
| మహతీతరామహద్వాచకం | -దు/-ది | -వు/-వి, -ను/-ని |

పై ప్రత్యయాల్లో ఇకారాద్యాలుగా ఉన్నవి ఇకారాంత రూపాలమీద చేరతాయి. -ము, - ఁడు, అనే ప్రత్యయాలు విధ్యర్థక, విధ్యర్థవ్యతిరేక రూపాలలో వస్తాయి. -మ్ము, - ండు ప్రత్యయాలు అగు-, తెచ్చు, -పోవు, -వచ్చు ధాతు రూపాంతరాలైన క-, తె-, పొ-, ర- (చూ. 4.2.4.5.1., 4.2.4.5.7., 4.2.4.5.8., 4.2.4.5.10) అనే ఏకాక్షర ధాతురూపాలపై చేరతాయి.

ఉదా.

| | -మ్ము | - ండు |
|---|---|---|
| క-: | కమ్ము (2:7801) | - |
| తె-: | తోడితెమ్ము(2:288) | తోడితెండు(3:4248) |
| పొ-: | పొమ్ము (3:5321) | పొండు (3:6213) |
| ర-: | రమ్ము (3:5249) | రండు (3:4949) |

'కండు' అనే రూపం శ్రీరామాయణంలో లేదు.

శ్రీ రామాయణం కావ్యంలో పురుష ప్రత్యయాలు చేరిన రూపాలు:
ఉత్తమ పురుష:
ఏకవచనం(-ని)

చేసితిని (6:11310)